
కథ

# కూడికలు తీసివేతలు



హనీఫ్

గలమ గలమ కాడ నిలబడి ధీనంగ అరుస్తుండు "అమ్మ గారూ...!" అని గొంతుల నుంచి ఆవాజ్ బైటికి ఎల్తలేదు. లోతు బాయిల బొక్కెన ముంచుతున్నప్పుడు, ఎక్కడ్నుంచో వస్తున్న సప్పుడు తీర్గ ఇనబడ్తంది. ఇంట్ల వుండి ఎవరైనా ఇంటే ముసిలతను గొంతని గిట్లనే ఆనవాలు పట్టచ్చు. ఆ దీన మైన గొంతుకి కొందరి మనసైనా కరగక మానదనిపిస్తంది. ఆ గొంతు విన్నోళ్ళకి, అంత ముసలితనంలోను ఓపికనంతా కూడగట్టుకొని గల్లీ, గల్లీ తిరుక్కుంటూ అడుక్కోనికి బైలెల్లడం వెనుక ఎంతటి దీనమైన పరిస్థితులు వుండి వుంటయోనని ఊహించడమంత కష్టం కాదు.

సింగరేణి కాలరీస్ కాలనీ కోటార్స్ కావడం వల్ల దెగ్గర, దెగ్గర వర్స పేర్సినట్లే వున్నయ్. ఒక్క గలమను ఇడవకుండా అడుక్కుంటూ వస్తుండు. యాద్గిరి ఇంటి మొత్తల "బిచ్చం పెట్టమ్మా" అని అర్సి ఆయాస మొచ్చి, కాస్త వూపిరి తీస్కోవడానికి కన్నట్టు ఆగిండు. తలుపు తెర్సిన ఇంటి యజమాని ఎవరా అని తొంగి చూసి ఇంట్లకి పోబోతూ తిరిగి పరీక్షగా చూసిండు. ఇంతకుముందు ఎక్కడో చూసిన మనిషిలాగ అగుపిస్తుండు, తేరిపారంగ చూసి యాదికొచ్చి "అరే మధారు సాయిబు నువ్వా?" అని పలకరించిండు యాదగిరి.

ఉలకలే పలకలే గట్లనే గలమకాడ నిలబడి చూస్తుండిపోయిండు, ఇంటి యజమాని వదలకుండా మళ్ళా "మదారు సాయిబు నిన్నే పిల్సేది" అన్నడు "నన్ను గుర్తుపట్టలేదా? లోపలికిరా" అని అభిమానంగా ఇంట్లకి రమ్మన్నడు. ఒక స్టూలు చూపిస్తూ కూర్చోమన్నడు.

"ఎట్లా బతికినోనివి ఏంటి, ఇట్లైపోయినవు ఏంది?" అన్నడు మదారు సాయిబుకు దుఃఖం ఆగలే కండ్లెంబడి నీళ్ళు బొటా బొటా కారవట్నాయ్. నోటెంట మాట పెగల్లేదు నోట్లోనే ఏవేవో గులిగిండు.

"ఏమేవ్, ఇటురా, ఎవరొచ్చిండ్లో చూడు" అని పెండ్లాన్ని పిల్సిండు.

"మన పెద్దమ్మాయి పెండ్లికి యాటపోతుల్ని అరువు ఇయ్యలే మదారు సాయిబు, పాపం ఎట్లా బతికినోడు ఎట్లైపోయిండు జూడు" అన్నడు యాద్గిరి. చూసి ఏమీ మాట్లాడలేకపోయింది. ముక్కుపుడుక ఏల్తోటి కదిలించుకొంట చూస్తుండిపోయింది.

"తెల్ల కమీజూ, తెల్ల పైజమా మాయనిచ్చేటోడు కాదు, ఒంటి మీద గుడ్డలు పాలు గారుతున్నట్లుండేవి కాదు" అని యాజ్జేసిండు యాదగిరి.

"మంచినీళ్ళు తాగన్నా" అని గ్లాసెడు చల్లటి మంచినీళ్ళు తెచ్చిచ్చింది. తాగినంక దుఃఖం దిగమింగినట్టై కాస్త తేరుకున్నాడు. మనసులో చేయిపెట్టి పాత జ్ఞాపకాల్ని కెలికినట్లైంది.

"ఏం జేయను యాదిగిరన్నా ఓడలు బండ్లైతై, బండ్లు ఓడలైతై అని పెద్దలు వుట్టిగన్నరా? గట్లనే కాలం రివాజూ...!" అని మదార్ సాయిబు ఎటో చూస్తూ ఆలోచనలో పడ్డడు. గత వైభోగం కండ్లముందు కదలాడింది.

ఎండలు కొద్దికొద్దిగా ముదరబట్టినయి. కుంకుడు చెట్టు నీడ పల్చబడుతుంది. ముదిరిన ఆకులు రాలుడు షురూ అయినయ్. కుంకుళ్ళు దోరగా పండిన ఉసిరికాయల తీర్గ నిగనిగలాడబట్నయ్. కొమ్మల నిండా ఇర్గ కాసింది చెట్టు. చుట్టూ జొన్న చేలు కోసిన్లు, మోపులు కడుతున్నరు చేలనిండా జనం, పరిగేరుడు, పెసరకాయలు ఏరుడు, జనప కట్టె కోసుడు ఎవల పని వాల్లు చేసుకుంటున్నరు. చేలన్నీ కలియతిర్గి మేకలు మస్తుగా తిన్నయ్. పొద్దు నడి నెత్తిమీదికి రాంగ మేకలన్నీ చెట్టు నీడకు చేర్నాయి. చుట్టూ మేకలు, నడుంగుల తను చెట్టు మొదలుకు ఆనుకొని కూసుండు. పైరగాలి వీస్తున్నది. సొరకాయలోని నీళ్ళు గుక్కెడు తాగి "ఒరె పీరయ్యా ఎటు పోయినవ్, కుంకుళ్ళు బాగున్నయ్ గదా అని కట్టెసిరి రాల గొట్టే వురా, చెట్టు ఆసామి లింగన్న మళ్ళా చెట్టు దాపుకు రానీయడు జాగ్రత్త" అని హెచ్చరించిండు.

బుజాన వున్న కండువా తీసి కిందపర్చిండు. మేకలన్నీ నెమరేస్తున్నయ్. మేకలు నెమరేస్తుంటే పచ్చిక వాసన మేకలు నోరు తెర్సినప్పుడల్లా అస్తుంది. అదో రకం ఇంపుగా వున్న వాసన. తను ఇష్టపడే సువాసన. మేకలన్నీ కలియజూసిండు, ఒక పాలి లెక్కబెట్టుకున్నడు అన్నీ ఉన్నాయి. కింద పర్సిన కండువా మీద ఏరి తెచ్చుకున్న చిన్నచిన్న గులకరాళ్ళు, ఎండిన మేక పెంట గోలీలు కుప్పగా పోసి లెక్క చూస్తుండు. ఒక్కొక్క మేకను ఎంతకు కొన్నది, అన్ని మేకలకు ఎంత డబ్బు కట్టింది లెక్క కడుతుండు, మదార్ సాహెబ్‌కు చదువు రాదు, కూడికలు, తీసివేతలు రావు. అన్నీ వేళ్ళమీద లెక్కలే. నోటి లెక్కలు, లేకుంటే గులకరాళ్ళ కుప్పలు, ఎండిన మేక పెంట గోలీల కుప్పలు పేర్సి లెక్కలు బీరుపోకుండ కడుతడు. వేల మీద బ్యారం చేస్తడు పైసా తేడా రానీయడు. ఈ దఫా మేకలన్నీ బలంగున్నయే దొరికినయి, బీరయ్య మందలోని మేకలంటే మాటలా, ఒక పట్టాన అమ్ముతాడు. బిడ్డ లగ్గం కుదిరి అమ్మిండుగని లేకుంటే అమ్ముతడా? 'మేకల్ని బిడ్డలోలిగ సాదుకునేటోడు' మనసులోనే అనుకున్నడు. లెక్క తెగట్లేదు. మళ్ళీ, మళ్ళీ కుప్పలు మార్చిమార్చి లెక్కగడుతుండు. లెక్కల్లో మునిగిపోయిండు మదార్ సాహెబ్.

ఇంతలోనే ఏదో గుర్తుకొచ్చి 'పీరయ్య' అని కేకేసిండు.

పీరయ్య చెట్టు నీడన కూర్చోని కూరుపాట్లు పడుతుండు పిల్సినట్లు ఇనపడి వులిక్కిపడి లేసి "మదారన్నా పిల్సినావా?" అన్నడు.


"పొద్దువాలిపోతంది. మేకల మందలేసే ఏళ్ళ అయింది. పాలు పితుక్కోనికి మీరాబీ ఇంకా రాలేదు వస్తుందేమో సూడు" అని పురమాయించి "మేక పిల్లలు పాలకోసం తన్లాడుతున్నాయి" అన్నడు దూరం దన్క చూసి "మీరాబీ అదిన రాట్లేదన్నా" అన్నడు పీరయ్య.

"మేకల పొదుగులకు వేసిన పాతలన్నా తీయి. పిల్లలు పాలు గుడుస్తాయి" అన్నడు.

ఇంతల బట్టమేక మరకని "బ్బె... బ్బే" అంటూ గడ్డం మేకపోతు గెదుముకుంటూ వురికి వచ్చి మీద పడ్డది. ఆదాటు వులిక్కిపడి లేవబోయిండు మదార్ సాహెబ్.

"దీని తల్లి సిగతరగ బాగ బలిసి విడ్సిపడుతుంది" ఆగాగు రేప్పొద్దుగాల ఆదివారం సంతలో పెండ్లి దావత్‌లోనో, శ్రావణమాసం జల్సాలోనో కాలరీసోళ్ళ మందుల ముక్కలాగా కర్సైపోతావుండు మిడిసిపడమాకు" అని తిట్టుకుంటూ మేకపోతు మీదికి కట్టెసిరిండు. ఆ అలికిడికి మేకల మందంతా లేసి చేన్ల మేతకురికినయ్.

ఊర్లో సగానికి సగం మంది సాయిబుల కుటుంబాలే ఒక్కరిద్దరు తప్పా అందరూ కూలికి పోయి కాయకష్టం చేసుకొని పొట్ట నింపుకునేటోళ్ళే. ఊర్లో ఇంటింటికి ఒక సైకిలుంటది. సైకిల్ తొక్కొచ్చినీడు పోరగాండ్ల దగ్గరి నుంచి పెద్దోళ్ళ దన్క, సైకిల్ క్యారేజికి తట్టగట్టి తెల్లారగట్ల లేచి ఊర్ల మీదకు పోతరు, కుంటిదో, గుడ్డిదో, బక్కదో, సావుగల మాలో నిలుస్తున్నదో ఏదో ఒకటి. మ్యాకనో, గొర్రెనో, ఆవునో దేన్నో ఒకదాన్ని తెచ్చి దెగ్గర్లో వున్న కొత్తగూడెం కాలరీస్ ఏరియాలో అమ్ముకొని పాతికో పరకో సంపాదించుకొని ఏ రోజుకారోజు కూలిగిట్టిందని పొట్టపోసుకొనేటోళ్లే ఎక్కువ.



మదార్ సాహెబ్ అట్లా కాదు నాలుగైదు వేలు చేత పట్టుకొని తెల్లంగి, తెల్ల పైజమా తొడుక్కొని మేకల బ్యారం చేసుకుంటూ కాస్త మంచిగ బతికేటోడు ఈ బ్యారం చిన్నప్పటి సంది చేస్తుండు. వారం పదిరోజులు ఊర్ల మీదికి పోయి మేకలు, గొర్లు కొని తెస్తడు. కొత్తగూడెం ఆదివారం సంతకు తోల్కోపోయి చిల్లర బ్యారానికి అమ్ముతడు. లేకుంటే కటికోళ్ళకు తెచ్చిన మందనంతా అమ్ముతడు. తనని "నవాబ్" గారని ఎవరన్నా పిలిస్తే పొంగిపోయిన దినాలెన్ని లేవు. రెండెకరాల భూముండేడిది. ఇద్దరు కొడుకులు, కూతురు కాయకష్టం చేసి బతికేటోళ్ళే. రెండు మూడేండ్ల సంది వర్షాలు కురవకపోయే, కురిసినా చాలీచాలని వర్షాలకు పంటలు అంతంత మాత్రంగానే పండినయి. పెద్దకొడుకు రెక్కలు ముక్కలు చేసుకొని రెండెకరాల్లో ఎవుసాయం చేసేటోడు. రెక్కల కష్టం ఇంటికి రాకపోయే. పండిన కొద్ది పంట ఎరువులకు, పురుగు మందుల అప్పులు కట్టటానికన్నా చాలక అప్పు యాడాది యాడాదికి పిల్లలు పెట్టుకుంటూ పెరిగింది. ఎవుసాయం చేయలేక వున్న ఆ కాస్తా భూమిని అమ్మి అప్పులు తీర్చి కూతురుకు 'నిఖా', చేసి ఓ అయ్య చేతిలో పెట్టిండు. 'భూమి పోయినా మానే, నెత్తి మీదున్న బరువు బాధ్యతను దించుకున్న తృప్తి మిగుల్చుకున్నాడు.

> **కూలి పని దొరకన్నాడు బిడ్డలిద్దరూ ఖాళీగుండక చిల్లుపడ్డ తప్పాలలకి, గిన్నెలకి, బొక్కెన్లకి మాట్లేసుడు, లాంతర్లు బాగుజేసుడు, గొడుగులు కుట్టుడు నేర్చుకున్నరు. ఏమి దారిలేక ఆ పనికే పొట్ట చేత పట్టుకొని దేశాల మీదికి పోతానంటున్నరు. తనేం అంటడు. ఏమీ మాట్లాడలే, ఎంతకాలం పస్తులుంటరు "సరే" నన్నడు.**

"ఏం జేత్తం తీయి, ఎట్లైతే గట్లనే అయితది. అల్లా బహుత్ బడా హై పైనుంచి మన కష్టాలన్నీ చూస్తనే వున్నడు. ఏదో ఒక దారి సూపిస్తడ"ని అల్లా మీన బరోసా వేసిండు.

వరసబెట్టి వర్షాలు కురవకపోవడంతో జనం కరువుల యమయాతన బడుతుండ్రు. నీళ్ళు లేవు. భూమ్మీద గడ్డిపోచన్న కండ్లకు కనిపిస్తలేదు. కరువుల గొడ్లని, మేకలని, గొర్లని పెంచడం కష్టమై పోయింది. జీవాలన్నిటిని వరసబెట్టి సంతలకు తోలుతుండ్రు ఆసాములు. ఇంటి ముంగటే జీవాల్ని సంపుకోలేక, కరువులో ఎదో ఒక ఆసరాగా పనికొత్తయని తెగ నమ్ముకుంటుండ్రు.

హైదరాబాద్ నుండి ఓ పరిశ్రమ ఏజెంట్లు ఊర్లమీదికి ఎగబడి కారు చవగ్గా జీవాల్ని కొంటబోతుండ్రు. మందలకు మందలు జీవాల్ని తోలుకపోబట్టి వాళ్ళతో యాపారంలో పోటీకి నిలబడలేకపోయిండు మదార్ సాహెబ్. చేతుల్లో మెదిలే కాస్త డబ్బులు కరువులో పొట్ట పోసుకోవడానికి సరిపోయినయ్. తను ఏ పని లేక మూలనపడ్డడు.

పిల్లలు కాయకష్టం చేస్తున్నరు. పనులు రోజూ దొరకటం లేదు. ఇంట్ల పస్తులు, బిడ్డలిద్దరు యమయాతన బడుతుండ్రు. పొద్దున పోయినోడు యాడ, యాడ తిరిగిండో కాళ్లీడ్సుకుంట ఇంటికి వచ్చిండు. ఈరోజు కూడా పని దొరకలేదు. మొఖం చూస్తేనే అర్థమైతంది. కొడుకుని చూసి మందలీయాలనుకున్నడు, వాలకం అదోరకంగా ఉంది. అందుకనే ఏమీ మందలీయలేకపోయిండు. సరాసరి ఇంట్లకుబోయినోడు జర సేపైనంక బయటికి వచ్చి "అబ్బా" అని పెద్దోడే పిల్సిండు. ఇనపడ్డది. ఏమి మాట్లాడాలే మళ్ళీ "అబ్బా" అని పిల్సిండు కొడుకు. "క్యా బేటా" అని కొడుకు మొఖం కెల్లి చూసిండు. కొడుకు కెల్లి చూపులు నిలబెట్టి సూళ్ళేకబోయిండు. కొడుకు మొఖం దిగులు నిండిన కుండలా ఉంది. కళ్ళు నేలకేసిండు.

"మాట్ల పనికి దేశం మీదకి పోతాం" అన్నాడు కొడుకు.

కూలి పని దొరకన్నాడు బిడ్డలిద్దరూ ఖాళీగుండక చిల్లుపడ్డ తప్పాలలకి, గిన్నెలకి, బొక్కెన్లకి మాట్లేసుడు, లాంతర్లు బాగుజేసుడు, గొడుగులు కుట్టుడు నేర్చుకున్నరు. ఏమి దారిలేక ఆ పనికే పొట్ట చేత పట్టుకొని దేశాల మీదికి పోతానంటున్నరు. తనేం అంటడు. ఏమీ మాట్లాడలే, ఎంతకాలం పస్తులుంటరు "సరే" నన్నడు. నడిచేందుకు దమ్ముల్లేక తనూ 'మీరాబి' ఇంటి పట్టునే వుంటం అన్నరు. వదల్లేక, వదల్లేక పెద్దోని కొడుకుని ముసులోళ్ళ దగ్గర ఇడ్సిపెట్టి పోయిండ్రు. కొడుకులిచ్చిన డబ్బులు కొన్ని దినాలకే కర్సు అయిపోయినయి. కూర్చొని తింటే కొండలు కరిగిపోతాయన్నట్టు ఎన్నోద్దులు వస్తాయి. పిడికెడు పైసలు. సైకిల్ షాపులో పనికి కుదిరిన మనవడు రోజుకు పదో పరకో తెస్తడు ఏపాటి సాల్తయి, ముగ్గురు మదుసులకు, ముసిల్దాన్ని పస్తులు పెట్టలేక ఈ ఏసంగట్టిండు. ఇజ్జత్‌ని కప్పాడిన పూరి గుడిసెలో పాతిపెట్టి జోలె భుజానేసుకొని, కర్రపోటు ఏసుకుంట అడుక్కోనికి బైలెల్లిండు. కాళ్ళకు పుండ్లు పడ్డాయి. రసి కారబట్నాయి. ఈగలు వాల్తున్నాయని పుండ్ల మీద గుడ్డపేలికతోటి కట్లు కట్టిండు. చిరిగిన గళ్ల లుంగి పేయి మీద చిరుగులు పడ్డ గూడల బనీను. బాగా మాసిపోయి వున్నాయి.

"జానెడు పొట్ట బలే ఏసాలు గట్టిస్తది" నోట్లోనే గొణుక్కున్నట్టు పైకన్నడు.

అంతా ఇన్నరు మొగుడూ పెండ్లాం ఏమి మాట్లాడాలో అర్థంకాక ఏమి చెప్పలేక గుమ్మనుండిపోయిండ్రు. "కష్టాలు మనుషులకేగా వస్తాయి. మానులకు వస్తయా? ఊపిరి వున్నంతకాలం పొట్ట తిప్పలు తప్పవు" అని చెప్పి "మాగి కాలం పొద్దు ఎంతోకాలం నిలవది" అంటూ నేలబట్టుకొని నిలబడనీకి చానాయాతన పడిలేసి కర్రపోటు ఆసరాతో నిలబడ్డడు. "చానా దూరం నడువాలె చీకటిపడితే ఇంటి కాడ ముసల్ది హైరానా పడుతది" అని దవదవ నడువ బట్టిండు

మదారు సాయిబు.

వారంరోజుల సంది జ్వరం, దగ్గు మంచానపడ్డడు మదారు సాహెబు. లేత్తలేడు. తెల్సినోళ్ళు వచ్చి చూసి పలకరించి ధైర్నం చెప్పి పోతున్నరు. పీరయ్య, మదార్ సాహెబ్‌లు సావాసగాళ్ళు. చిన్నప్పటి సంది దినమంతా జంట బాయకుండ కల్సి తిరిగేటోళ్ళు మేకల బ్యారం బోయిన, వాగులో చేపలు పట్టబోయినా సవాసం గుండేటోళ్ళు. మేకల బ్యారం మానేసినంక వారానికి ఒక్క పాలన్నా కలుసుకొని కష్టాలు చెప్పుకొని కళ్ళు తడిపెట్టుకుంటరు. మదార్ సాహెబ్ మంచానపడ్డడు. లేత్తలేడు, ఎడతెర్పి లేకుండా జరం వస్తంది పోతందని, దానికితోడు దగ్గని తెల్సి చూసిపోదామని పీరయ్య మదార్ సాహెబ్ ఇంటిముందు గలమలో వచ్చి నిలబడ్డడు. ఇంట్లో ఏమీ అలికిడి లేదు. పందిరికింద శద్దరి కప్పుకొని కుక్కిమంచంలో ఎవరో పడుకొని వున్నరు. మదారు సాహెబే అనుకొని కంచె తడక జరుపుకొని లోనికొచ్చి 'అన్నా' అని రెండు మూడుసార్లు పిల్సిండు, మంచంలోంచి కాస్త కదిలి 'ఎవరూ?' భారం గన్నడు మదార్‌సాహెబ్.

నిప్పు మీద నివురు కప్పుకున్నట్లు దేశంలో ఏదో మబ్బు మాయ తెరలు కమ్ముకుంటున్నాయనిపిస్తంది. తురుకోల్ల ఈ పెనక నీడ మసిపోబట్టినట్లు అనిపిస్తంది. అలా అనిపీయంగనే ఇవుల సర్సుకొని లేదు. లేదు యాడే ఏరుబడి ఉన్నాం. పేగుల పేగులు మెలిపడిపోయివున్నాయి. ఒక పేగును తెంపేస్తే తలిమ్మ పేగులు సవిసిపోకుండా ఎలా వుంటాయి. తనలో తానే సమాధానాలు ఇచ్చుకుంట ఆలోచనల మునిగిండు.

"నేనన్నా పీరడ్ని" అన్నడు.

కళ్ళు కాస్త తెర్సి చూసి "ఎటో ఊరు పోయినవు అని విన్న, ఎక్కడికి పోయినవు?"

"చిన్నబిడ్డ ఇంటికి" సర్లేగాని ఎట్లున్నదే వంట్లో మంచిగ లేదని విన్న, జరం విడువకుండా వస్తుందట గదా" అన్నడు పీరయ్య.

"ఈయాల్నో రేపో పోయే పాణం, అంతా ఆపేచ్చనగాని అంతా మట్లో కల్సి పోయేటోళ్ళమే" అన్నడు ఎటో చూస్తూ మదార్ సాహెబ్ నిరాశ నిండిన కళ్ళు తడిసి వున్నాయ్.

"ఫికర్ పడమాకు తగ్గుద్దిలే" అని ధైర్నం చెప్పిండు.

"ఏమో, అల్లా తన కాడికి తీస్కోపోయినా బాగుండేది" అన్నాడు మదార్ సాహెబ్.

"మీరా బీ వదిన యాడికి పోయింది?" అడిగిండు పీరయ్య.

"ఆర్.యం.పి డాక్టరు దగ్గర మందు బిళ్లలు తెస్తనని బోయింది. పూట గడుస్త లేదు. దానికి తోడు ఈ రోగం" అని మూల్గిండు.

"సర్లేగాని వచ్చే ఆదివారం బిడ్డ మొక్కు తీర్చుకోవడానికి పెద్దమ్మగుడికాడికి పోతున్నదంట. వచ్చేటప్పుడు నిన్ను గూడా పిల్సుకరమ్మన్నది" అన్నడు పీరయ్య.

"గట్లనే, నువ్వు రమ్మంటే రాకుండా వుంటనా ఏది" అన్నడు నవ్వుముఖంతోటి.

ఈ పలకరింపులు, మంచిల చెబ్బరలో పిల్సుడు నాల్గు దినాలేనేమో అనిపిస్తుంది. నిప్పు మీద నివురు కప్పుకున్నట్లు దేశంలో ఏదో మబ్బు మాయ తెరలు కమ్ముకుంటున్నాయనిపిస్తంది. తురుకోల్ల ఈ పెనక నీడ మసిపోబట్టినట్లు అనిపిస్తంది. అలా అనిపీయంగనే ఇవుల సర్సుకొని లేదు. లేదు యాడే ఏరుబడి ఉన్నాం. పేగుల పేగులు మెలిపడిపోయి వున్నాయి. ఒక పేగును తెంపేస్తే తలిమ్మ పేగులు సవిసిపోకుండా ఎలా వుంటాయి. తనలో తానే సమాధానాలు ఇచ్చుకుంట ఆలోచనల మునిగిండు. ఇద్దరి మధ్య కొంతసేపు మౌనం రాజ్యమేలింది. అదాట్న ఏదో గుర్తొచ్చినోడిమల్లే పీరయ్య చేయి పట్టుకొని వుపుతూ హుస్సేన్‌సాబ్ పెద్ద కొడుకుని, అదే పట్నంలో ఉద్యోగం చేస్తున్నడే, వాడ్ని పోలీసులు పట్టుకొని జైల్లో పెట్టిండ్రంట. 'పోటా' చట్టం కింద అరెస్టు జేసిన్నంట. తెగ పరేషాన్ అవుతుండు, పోయి పలకరీయకపోయినావు" అన్నడు మదార్ సాహెబ్.

"పేపర్ల చూసినగాని, మనూరబ్బాయి అనుకోలే"

కష్టపడి పొల్లగాన్ని సదివిచ్చిండు. ఏదో ఉద్యోగం దొరికింది బతుకు తడులే అనుకున్నడు హుస్సేన్ సాయిబు. ఈ వార్తతోటి నెత్తిన పిడుగుపడ్డట్టైంది, కుంగిపోతండు." సాయిబులంటేనే ఓరుస్తలేరు, మంచిగ బతుకుతంటే కండ్లల్ల నిప్పులు పోసుకుంటున్నరు ముండాకొడుకులు సచ్చిన్నాడు ఎవలం ఏం కట్టుకోబోతాం బొందలగడ్డకి, గీ విషయాల మీదనే ఇస్లామా మీటింగ్ వుందని ఇంటికొచ్చి పిల్సిన్రు, నేను పోలే ఏదో చేటు కాలం దాపురించినట్లుంది దునియాల" అని నిట్టూర్చిండు మదార్ సాహెబ్.

"ఇడ్సి పెట్టిండ్రా లేదా?" అని అడిగిండు పీరయ్య.

"ఇడ్సుడా, గిడ్సుడా ఎన్‌కౌంటర్ చేత్తరేమోనని తెగ పరేషాన్ పడుతుండు" అన్నడు.

పీరయ్య ఆలోచనలో పడ్డడు. జరసేపైనంక "అంతటా గట్లనే వుంది. ఏం ముంచుకొస్తున్నదో ఈళ్ళకి మాయరోగం. నిన్నమొన్నటి దన్క గుడి గలమలో కాలు పెట్టనిచ్చేటోళ్ళు కాదు, ఎక్కడ్నుంచి ముంచుకొచ్చిందో ప్రేమ, మొన్ననే కొత్తగా పార్టీలో చేరిన కర్ణపాయన మా ఇండ్లకొచ్చి మీరూ హిందువులేనని బొట్టిపెట్టి మీటింగ్ పెట్టిండు. ఇంటింటికి త్రిశూలాలు పంచిపోయిండు" అన్నాడు

## చేతిలో ఓ పుస్తకం

**పు**స్తకాలు చదవడానికి తీరిక లేదని చాలామంది చెబుతుంటారు. కానీ చదవాలన్న తపన ఉండాలేగానీ చదవడం అసాధ్యం కాదు. ఎంత బిజీగా ఉన్నా రోజుకో అరగంటో, గంటో చదువుకోవడం సాధ్యమే. దీనికోసం ప్రత్యేకించి టైమ్ కేటాయించుకోవడం ఒక పద్ధతి. అలా కాకుండా దొరికిన కాసింత టైమ్‌లో కూడా నాలుగు పేజీలు చదవడానికి ప్రయత్నించడం మరో పద్ధతి. అందుకోసం మన వెంట ఎప్పుడూ ఓ పుస్తకం ఉండాలి. అది కథల పుస్తకమే కావచ్చు లేదా పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన పుస్తకం కావచ్చు... స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకమే కావచ్చు... ఇలా ఏదైనా మీకు ఆసక్తి కలిగిన పుస్తకం దగ్గర ఉంచుకోవాలి. ఒక పుస్తకం చదవడం అయిపోగానే మరో పుస్తకాన్ని తీసుకోవాలి. ఇలా చేస్తే ఎన్నో పుస్తకాలు చదువుకోగలం. టైమ్ దొరికినప్పుడల్లా చదవాలి. ప్రయాణాల్లో పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి. పుస్తకాలు మన ఆలోచనా పరిధిని విస్తృతం చేస్తాయి. మన మనసులు విశాలం కావడానికీ, కొత్త వెలుగును సంతరించుకోడానికి తోడ్పడతాయి. అందుకే పుస్తకాలు చదవాలి. ఇంట్లో పిల్లలు చదువుకునేటప్పుడు పెద్దలు టీవీ చూస్తుండటం గాక ఏదో ఒక పుస్తకం చదువుతూ కూర్చోవాలి. ఇలా పుస్తకాలు చదవడం వల్ల మనకు తెలియకుండానే మనం ఓ ఆనంద పారవశ్యాన్ని అనుభవిస్తాం. ఎందుకంటే ఓ పుస్తకం చదవడమంటే మనకి తెలియని లోకాల్లోకి ప్రయాణించడం.



పీరయ్య.

"ఏమంటున్నరు గూడెంలో మనోళ్ళు?"

"కొంటె కారు పోరగాళ్ళు ఈలలేస్తున్నరు. వాల్ల కేమెరక నైజాం నవాబు పాలనలో కర్ణపాయన తండ్రి కూత్తె చేసిందా, పిర్కా అంతట భూముల రకాలు, పన్నులు వసూలు జేస్తూ నవాబుల పంచన జేరి ఎన్ని ఆగడాలు చేసిండు. కోడి పెట్టెలు హలాల్ చేసి వండి పెటిట్నంత సులువుగా గూడెంలోని ఎందరి ఆడపోరగాండ్ల మానాలు, ప్రాణాలు తీసిండు. మన అయ్యలు చూడలేదా? లోకం అప్పుడే మర్సిపోద్దా, ఇప్పుడున్న ఈ దొరోని భూములన్నీ యాడియి, అప్పుడు దొబ్బినయి కావు, ఇప్పుడు తురుకలు శత్రువులైనారు. నైజాం నవాబు పాలనలో ప్రజల మీద నవాబుల కంటే ఈళ్ళ జులుమే ఎక్కువనాయె" అన్నడు పీరయ్య.

"ఈళ్ళు పగతీర్చుకోడానికి నవాబులు, రాజ్యాలు ఏడున్నాయ్. వాళ్ళు చేసిన మంచీ చెబ్బర ఏనాడో మట్టిల కల్సిపోయే. ఇంట్ల పేదరికం, నెత్తిన నవాబుగిరి పెట్టుకొని వళ్ళమ్ముకుని పొట్ట నింపుకొనే తిప్పలు తప్పుతలేవు. రెక్కాడితేగాని డొక్కాడని దినాలు ఎవరు మారుస్తలేరు. దినదినం దిగజారుడు తనమే మిగిలింది." మదార్ సాహెబ్ నిట్టూర్చిండు.

గుండెంతా బరువెక్కిపోయింది. ఎటో చూస్తూ భారంగా కదిలి "దునియాలో ఏం జరుగుతుందో, ఏమో బిడ్డలు పొట్టలు చేతపట్టుకొని బతకనీకి దేశం మీదికి పోయిన్రు", బిడ్డలు ఇంటికి తిరిగొస్తే బాగుండు, వాళ్ళ చేతుల్లో చచ్చిపోయేటోన్ని కడసూపుకు అందుతరో లేదో..." అని దిగులుగా పీరయ్య కెల్లి చూసింది.

"అదేం మనసులో పెట్టుకోమాకు, మేం అందరం లేం, నిన్ను ఒంటరోన్ని జేత్తమా. ఏంది?" "చిన్నప్పటి సంది చేయి, చేయి పట్టుకొని ఊరూరా తిరిగినోళ్ళం. నీ సవాసం ఇడస్తనా, పరేషాన్ పడకన్నా" అని పీరయ్య భుజం తట్టి ధైర్నం చెప్పి ఊర్లోకి పోయి వస్తనని పోయిండు.

"కాలం గడ్డుదైపోయింది. దునియాల మడుసుల్ని సుఖంగా బతకనిత్తలేరు" తనలో తను గొణుకుంట ఎవల మీదనో కోపం పొంగుకొచ్చి ఖాండ్రించి వుమ్మిండు. దగ్గుపొర కమ్ముకొచ్చింది. ఊపిరి మసలని దగ్గు "అల్లా" ఈ పేయిని చల్ల బర్చు మెరే మాలిక్ అనీ చేతులెత్తి "దువా" చేస్తుండు పైకి ఎటో చూస్తుండు మదార్ సాహెబ్. నీలం రంగుతో ఆకాశం శూన్యంగున్నది.

●

# రేకుపెట్టె

మెల్లగా దింపండి
సందుక సొట్టపడేను.
బరువంటారా
అది నా అనుభవాల రాశి.
గతించని జ్ఞాపకాల
ఘనీభవించిన
కన్నీళ్ల రాళ్లబరువు.

మీ ఫారిన్ సూట్‌కేసుల పక్కన
కంటికి నలుసులా వుంది కదూ!
దాన్నెలాగూ పారెయ్యలేరుగాని
రంగు వేయిస్తానంటారా
ఏ రంగు వేయిస్తారు
బతుకు రంగు వేస్తారా
బతుకు ఏ రంగులో వుంటుందో తెలుసా మీకు?

మారుతున్న కాలంలో
మడతలు మరపుల్ని ప్రసవిస్తాయి.
నాకూ సందుకకూ మధ్య బంధరాహిత్యం
కాలానికి చేతనయ్యేది కాదు.

ఐదు మైళ్లు
నడినెత్తి మీద మోశాను దీన్ని
చేతులు చీరుకపొయ్యేవి గాని
చేతుల మీద పెంచే బిడ్డలాగే నా సందుక.

దాని గొళ్లెం
రెండుసార్లు విరిగిపోయింది.
తాళం
గుచ్చి కెలికితేగాని తెరుచుకునేది కాదు.
రిపేరు చేసినవాడు
నాకిప్పటికీ పెద్ద హీరో.

అరె బుడ్డోడా!
దాని మీదెక్కి తొక్కకురా
నా గుండె నలిగిపోతుంది.
అందుకనే కాదు
సందుకలోని ఉత్తరాల్లో
నిప్పుకణికలున్నాయిరా
నీ బుజ్జి కాళ్లు కాలుతాయి నాన్నా
దిగు!

– డా॥ ఎన్.గోపి

